A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 186 గురువారం 08 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## టిడిపి జనసేన గెలుపే లక్ష్యంగా..

# మరో అడుగు ముందుకు.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఫిబ్రవరి 07: ఏపీలో పొత్తుల అంశం క్లైమాక్స్ దశకు చేరుకుంది. బిజెపితో కలిసి వెళ్లాలనుకున్న టిడిపి, జనసేన వ్యూహానికి ఈరోజు మరో అడుగు పడనుంది. బిజెపి అగ్రనేతలు అమిత్ షా, జెపి నడ్డాతో చంద్రబాబు భేటీ కానున్నారు. పొత్తుల అంశాన్ని తేల్చనున్నారు. అయితే బిజెపి నుంచి సీట్ల డిమాండ్ భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో చంద్రబాబు పార్టీ ముఖ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అందరి అభిప్రాయాలను సేకరించారు. పొత్తు ఉభయతారకంగా ఉంటేనే సమ్మతించాలని పార్టీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో బిజెపి ఏకపక్ష డిమాండ్ కు ఒప్పుకోవద్దని చంద్రబాబు వద్ద సీనియర్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 2009లో బిజెపికి శక్తికి మించి ఇచ్చిన సీట్ల విషయాన్ని సీనియర్లు గుర్తు చేశారు. ఇప్పటికే జనసేనతో పొత్తు కారణంగా 25 నుంచి 30 అసెంబ్లీ స్థానాలు వదులుకోవాల్సిన విషయాన్ని ప్రస్తావించారు. ఒకవేళ బిజెపి కోరిన విధంగా అధిక స్థానాలు కేటాయిస్తే పార్టీలో ఒక రకమైన వ్యతిరేకత వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం. బిజెపికి మూడు ఎంపీ, పది అసెంబ్లీ స్థానాలు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. కానీ బిజెపి మాత్రం 25 అసెంబ్లీ స్థానాలు, 6 నుంచి 8 ఎంపీ స్థానాలు అడుగుతున్నట్లు సమాచారం. దీనిపైనే తెలుగుదేశం పార్టీ నేతలతో చంద్రబాబు చర్చలు జరిపారు. వారి అభిప్రాయాలను సేకరించారు. అమిత్ షా ప్రతిపాదనపై ఎలా ముందుకెళ్లాలి? పార్టీ నిర్ణయం ఎలా చెప్పాలి అన్నదానిపై చర్చించారు. బిజెపి పెద్దలు సైతం పొత్తుకు అంగీకరించడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా బిజెపి 400 సీట్లు దక్కించుకోవాలని వ్యూహంతో ఉంది. బిజెపికి 370 సీట్లు వరకు వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తోంది. మిగతా స్థానాలను మిత్రపక్షాలతో నెట్టుకు రావాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో జెడిఎస్, టిడిపి, జనసేనల సహకారంతో సీట్లు సాధించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. టిడిపి సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్, టిడిపి నుంచి బిజెపిలో చేరిన సీఎం రమేష్ ఇదే అంశంపై అమిత్ షా తో వరుస మంతనాలు జరుపుతున్నారు. ఎప్పటికప్పుడు చంద్రబాబుతో మాట్లాడి ఇరుపక్షాల ప్రతిపాదనను ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.



మరోవైపు బిజెపి ఎంపీ స్థానాలకు పట్టుపట్టే అవకాశం ఉంది. ఎమ్మెల్యే స్థానాల విషయంలో పట్టు విడిచినా.. ఎంపీ స్థానాలకు వచ్చేసరికి మాత్రం కనీసం 6 సీట్లు కేటాయించాలని కోరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఢిల్లీ నుంచి సైతం అదే సంకేతాలు వస్తున్నాయి. అయితే టిడిపి ముఖ్య నాయకులు మాత్రం బిజెపికి మూడు ఎంపీ స్థానాలు, 10 వరకు అసెంబ్లీ స్థానాలు ఇస్తే పర్వాలేదని అధినేత చంద్రబాబుకు సూచించినట్లు తెలుస్తోంది. అంతకుమించి సీట్లు ఇస్తే మాత్రం పొత్తు ద్వారా లాభం కంటే నష్టం అధికమని భావిస్తున్నట్లు సమాచారం. అయితే కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఎన్నికల క్యాంపెయినింగ్ సాధ్యమని.. బలమైన వైసీపీని ఢీకొట్టాలంటే కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరమని చంద్రబాబు పార్టీ నేతలకు వారించినట్లు సమాచారం. అమిత్ షాతో సమావేశం అయినప్పుడు చంద్రబాబు ఎలా వ్యవహరిస్తారు అన్నది ఇప్పుడు కీలక అంశంగా మారింది. రేపటికి పొత్తుల విషయంలో ఒక క్లారిటీ రానుంది.

# సంక్షేమానికి పెద్ద పీట..

## ఏపీ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా భారీగా నిధులు కేటాయించింది. బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి ఏకంగా రూ.71,740 కోట్లు కేటాయించి రికార్డు సృష్టించింది ప్రభుత్వం. బీసీల కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది. రూ.20 వేల కోట్లతో రాష్ట్రంలో నాలుగు ఓడ రేవుల నిర్మాణం చేపట్టనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. కొత్తగా నిర్మించనున్న ఈ ఓడ రేవుల ద్వారా 75 వేల మంది కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో తాగునీటి పథకాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి గాను ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 10,107 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో10 కొత్త మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రులు, నాలుగు ఇతర ఆస్పత్రులు, మూడు నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు.

# ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల






విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలం నుంచి విడుదల చేశారు.

ఈ నెల 12వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం అవుతుందని.. ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారాయన.

ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ వివరాల్ని మంత్రి బొత్స మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2024 డీఎస్సీని ప్రకటిస్తున్నాం. ఏడు మేనేజ్ మెంట్ల పరిధిలో 6100 పోస్టులతో డీఎస్సీని ప్రకటిస్తున్నాం. మెగా డీఎస్సీలో.. మొత్తం పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జీటీ పోస్టులు, 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి డీఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 7వ తేదీతో ముగుస్తుంది. విద్య మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. మా ప్రభుత్వం ఈ అయిదేళ్లలో రూ.73 వేల కోట్లు విద్య పై ఖర్చు చేసింది అని మీడియాకు మంత్రి బొత్స తెలిపారు.

డీఎస్సీ ప్రక్రియ ఇలా..

ఈ నెల 12వ తేదీ నోటిఫికేషన్ రిలీజ్‌తో డీఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఆన్‌లైన్‌లో 12వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య https://cse.ap.gov.in/login-homeలో దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో డీఎస్సీ పరీక్షలు ఉంటాయి. మార్చి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదల అవుతుందని.. ఏప్రిల్ 1వ తేదీన కీలో అభ్యంతరాలపై స్వీకరణ ఉంటుందని.. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తామని చెప్పారాయన. ఏప్రిల్ 7వ తేదీన డీఎస్సీ ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు


టెట్ ప్రక్రియ ఇలా..

ఈ నెల 8వ తేదీ నుంచి టెట్ ప్రక్రియ (నోటిఫికేషన్‌తో) ప్రారంభం అవుతుంది. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీల్లో %ష్ట్రజూం://ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/శ్రీశీస్త్ర ఱఅష్ట్రశీఎవ%వెబ్‌సైట్‌లోఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. 19వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. 23 వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 27వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ లోపు రెండు సెషన్స్‌లో ఏపీ టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక కీ మార్చి 10వ తేదీన.. కీపై అభ్యంతరాల స్వీకరణ 11వ తేదీ దాకా ఉంటుంది. ఫైనల్ కీ మార్చి 13వ తేదీన రిలీజ్ చేస్తారు. మార్చి 14వ తేదీన టెట్ తుదిఫలితాలు వెలువడతాయి.

వేరే రాష్ట్రాల్లో ఉంటున్న ఏపీకి చెందిన వారి కోసం కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం https://cse.ap.gov.in/loginhome వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారాయన.

## వైసీపీ పై పట్టణాల్లో ఇలా..

# పల్లెల్లో అలా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 07:

వచ్చే ఎన్నికల్లో ఏపీలో రాజకీయ పార్టీల మధ్య పోరు తీవ్రంగానే ఉంది. ఏ పార్టీ గెలుస్తుంది అనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. అయినా సరే ఎవరికి వారు గెలుపు ధీమాతోనే ఉన్నారు. వైసిపి ఒంటరిగా ఎన్నికలకు వెళుతుండగా, టిడిపి, జనసేన లు పొత్తు పెట్టుకుని వైసీపీపై రాజకీయ దండయాత్ర చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయి, ఇక టికట్ల కేటాయింపు విషయంలో వైసిపి అధినేత, ఏపీ సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ పార్టీ నేతలకు అంతు పట్టడం లేదు. కొత్త ముఖాలను తెరపై తెస్తూ, పార్టీలో కీలకంగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలను సైతం తప్పిస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా జగన్ ముందడుగు వేస్తున్నారు. 175 స్థానాల్లోనూ గెలుస్తామనే ధీమాను వ్యక్తం చేస్తూ..


అభ్యర్థి ఎవరైనా తన పాలన చూసే జనాలు ఓట్లు వేస్తారనే నమ్మకంతోనే జగన్ ఉన్నారు. అయితే జగన్ పాలనపై జనాల్లో ఏ అభిప్రాయం ఉందనేది ఎవరికి పెద్దగా క్లారిటీ రావడం లేదు.

వాస్తవంగా చూసుకుంటే పట్టణాల్లో వైసిపి పై కాస్త వ్యతిరేకత కనిపిస్తున్నట్లుగా అనేక సర్వేల్లో తేలింది. ముఖ్యంగా పట్టణాల్లో పెద్దగా అభివృద్ధి చోటు చేసుకోకపోవడం, వివిధ వర్గాల్లో నెలకొన్న అసంతృప్తి, ఇవన్నీ వైసీపీకి ఇబ్బందికరంగా మారాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఉద్యోగస్థుల్లోనూ కాస్త వ్యతిరేకత కనిపిస్తుంది. సరైన సమయానికి జీతాలు రాకపోవడం, తమ ప్రయోజనాలు కూడా అందకపోవడం వంటివి అసంతృప్తి కలిగిస్తున్నాయట. తమ ప్రయోజనాల గురించి పట్టించుకోకుండా, పూర్తిగా సంక్షేమ పథకాలతో ఖజానా మొత్తం ఖాళీ చేస్తూ ఉండడం, ముఖ్యంగా వాలంటీర్ వ్యవస్థ వచ్చిన దగ్గర నుంచి తమ అదనపుఆదాయం పూర్తిగా కోల్పోయామనే బాధ ఉద్యోగుల్లో ఉంది. రేషన్ కార్డు నుంచి పించను, సంక్షేమ పథకాలకే లబ్ధిదారుల ఎంపిక వంటి వాటి విషయాల్లో తమ ప్రమేయం లేకుండానే వాలంటరీ వ్యవస్థ ద్వారా అన్ని ప్రజలకు అందడం వంటివి కూడా ప్రభుత్వ ఉద్యోగుల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయట. ముఖ్యంగా పట్టణాల్లో రహదారులు మరమ్మతులకు గురైనా, వాటిని పట్టించుకోకపోవడం, మురుగు సమస్య ,విద్యుత్ చార్జీలతో పాటు, ఇంటి పన్ను, చెత్త పన్ను వంటి విషయాల్లో పట్టణాల్లో వైసీపీకి కాస్త వ్యతిరేకత కనిపిస్తోంది. కానీ పల్లెల్లో మాత్రం వైసిపి ప్రభుత్వం పై సానుకూలత ఉందని, జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకుంటున్న లబ్ధిదారులంతా మళ్ళీ వైసీపీ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా అనేక సర్వేల్లో తేలింది. అయితే పట్టణ ప్రాంతాల్లో ఉన్న నియోజకవర్గాల్లో వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కష్టమవుతుందనే సంకేతాలు వెలబడుతున్నాయి. జగన్ మాత్రం అన్ని చోట్లా వైసీపీ జెండానే ఎగురుతుంది అనే ధీమాలో ఉన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చేందుకు" మోది క్యాంటీన్".

**-అన్నా క్యాంటీన్‌లో ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం.**
**-అభిరుచి సేవాసమితి ఆర్థిక సాయంతో. -సేవకు అడ్డు పడొద్దు..అభిరుచి మదు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మోది క్యాంటీన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు కు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అందించారు.కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీనివాసులు కు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వున్న అన్నా క్యాంటీన్లో పేదల కు ఉచిత భోజనం అందించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వెచ్చే రోగులు,బంధువులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పేదవారు అధికంగా వస్తుండడంతో వైద్యం ఖర్చులతో పాటు భోజన ఖర్చులు తడిసి మోపడవుతున్నాయని అన్నారు.అభిరుచి సేవా సమితి ద్వారా ఉచితంగా బోజన వసతి కల్పించాలని నిచ్చాయించుకున్నానని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అన్నా క్యాంటీన్ నిరుపయోగంగా వుండడంతో అక్కడ మోది క్యాంటీన్ కు అనుమతి ఇస్తే సొంత ఖర్చులు పెట్టుకుంటాను అన్నారు.అన్నా క్యాంటీన్ లో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి కోసం కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయానని అన్నారు.ఆసుపత్రి అధికారితో మాట్లాడుతానని కలెక్టర్ చెప్పారని అన్నారు.పేద ప్రజల ఆకలి తెరిస్తే జీవితంలో అంతా కంటే ఆనందం ఏమి లేదన్నారు.డబ్బు ఎంత సంపాదించినా సేవలో వచ్చే ఆనందం మరువలేనిది అన్నారు.అధికారులు ఏర్పాటుకు అవకాశం ఇస్తే



త్వరలో పేదలకు నాణ్యమైన భోజనం ఉచితంగా అందిస్తానని అన్నారు.నా సంకల్పానికి అందరూ ఆశీర్వదించండి,సేవకు అడ్డుపడవద్దని కోరారు.

# ఓటర్ల జాబితాలోని తప్పొప్పులను సరి చేస్తాం.

**-చాలెంజ్ ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తాం.**

**-జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 07:
తుది ఓటర్ల జాబితాలోని తప్పొప్పులను సరి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓటర్ల జాబితా, స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ శివరాముదు, వైయస్సార్ సిపి పార్టీ తరఫున సాయిరాం రెడ్డి, బిజెపి పార్టీ తరఫున చంద్రశేఖర్, సిపిఐ (మార్కిస్టు) పార్టీ తరఫున నరసింహులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని తప్పొప్పులను సరి చేస్తామని వెల్లడించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనల మేరకు చాలెంజింగ్ ఓటింగ్ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపుకు సంబంధించి శాంతిరాం ఫార్మసీ, ఇంజనీరింగ్ కాలేజీలకు బదులుగా ఎస్విఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేయవలసిందిగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా పరిశీలిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వీధి కుక్కలు దోమల భారీ నుండి ప్రజలను కాపాడండి.- సిపిఐ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:
నంద్యాల పట్టణంలో వీధి కుక్కల బారినబడి చిన్నపిల్లలు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని అదేవిధంగా దోమల బెడద కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రులు పాలవుతున్నారని వెంటనే అధికారులు వీధి కుక్కల నుండి దోమల భారి నుండి ప్రజలను కాపాడాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి గారికి డిమాండ్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు సిపిఐ సలీం నగర్ శాఖ కార్యదర్శి భూమని శ్రీనివాసులు. సహాయ కార్యదర్శి.సుబ్బరాయుడు. భాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో వీధి కుక్కలు చిన్నపిల్లలు ప్రజల పై దాడులు చేయడంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరే త్తినట్టు ఉండడం దుర్మార్గమని అదేవిధంగా దోమలు విపరీతంగా ఉన్నాయని వాటి కారణము 42 వార్డులలో అనేక ప్రాంతాలలో మురుగు నీరు నిల్వ





ఉండడంవల్ల వాటిపైన దోమల పిచికారి చేయకపోవడం కూడా కారణమని పట్టణ ప్రజలు ఇంత కుక్కల బారిన దోమల బారిన పడి రోగాల బారిన పడుతుంటే మున్సిపల్ చైర్మన్. వార్డు కౌన్సిలర్లు. వాటిపైన ఏమాత్రం మాట్లాడకపోవడం విచారకరమని అన్నారు. నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర రెడ్డి పట్టణంలోని అనేక వార్డులలో తూ తూ మంత్రంలా చేస్తున్న అభివృద్ధిపైనా మాట్లాడుతున్నారే గాని పట్టణంలో ని ప్రజా సమస్యల పైన ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని పట్టణంలో జరిగే పరిణామాలపై దృష్టి పెట్టి ప్రజలు పడుతున్న బాధలను గుర్తించాలని పై నాయకులు హితవు పలికారు. వెంటనే మున్సిపల్ అధికారులు. అధికార పార్టీ వార్డు కౌన్సిలర్లు పలువార్డుల్లో వీధి కుక్కల బెడద. దోమలబాధల నుండి పట్టణ ప్రజలను కాపాడాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించవలసి వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

# మసీదుల పరిసరాలను శుభ్రం చేయించిన కార్పొరేటర్

., కూకట్ పల్లి:
కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్ లో రాత్రి షబే మిరాజ్ పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మసీదుల వద్ద జిహెచ్ఎంసి సఫాయి సిబ్బందితో క్లీనింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మొత్తం 22 మసీదులు ఉన్నాయని జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ లకు తెలుపుతూ అన్ని మసీదు ల దగ్గర సఫాయి సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, అబ్దుల్ సలీం, బాబా, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి ముత్యాల దుర్గ, సన్నరాజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ స్వామి దర్గా హుండీ ఆదాయం రూ. 2,36,354 లక్షలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 07:
మహానంది మండలం నందిపల్లి గ్రామంలోని మదర్ స్వామి దర్గా లోని హుండీ కానుకల లెక్కింపును దర్గా కమిటీ సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా రెండు లక్షల 36 వేల 354 రూపాయల ఆదాయం వచ్చింది అని తెలిపారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ 8 నెలలపాటు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించగా రూ. 2,36,354 రూపాయలు ఆదాయం వచ్చిందని, అలాగే మూడు వెండి గొడుగులు, రెండు వెండి ఉయ్యాలలు, రెండు వెండి గుర్రాలతో పాటు, ఆరు ఇత్తడి గుర్రాలు కానుకలుగా వచ్చాయని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం గ్రామ పెద్దలు,మహానంది పోలీసుల పర్యవేక్షణలో నిర్వహించారు.





# వాటర్ ట్యాంకి పడగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 07:
పాణ్యం మండల కేంద్రంలో బస్టాండ్ నందు బీసీ కాలనీలో వాటర్ ట్యాంక్. పక్కల ఉన్న స్థల యజమాని స్థలం ఆక్రమించుకోవడానికి 20 ఏళ్ల నుండి ఉన్న ఉపయోగంలో ఉన్న చిన్న వాటర్ ట్యాంక్ ని పడగొట్టడం జరిగినది. పడగొట్టిన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై అశోక్ కు ఎమ్మార్వో ఫణికుమార్ కు సిఐటియు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్ మాట్లాడుతూ రాబోయేది వేసవికాలంనీటికి. ఇబ్బంది పడుతు ఐదు రోజులుగా త్రాగుటకు నీరులేక అవస్థలుపడుతున్నారు. పశువులు లకు నీరు లేక దూరంగా నుండి తెచ్చుకుంటున్నాము. ఆ వాటర్ ట్యాంక్ నుండి 200 కుటుంబాల ప్రజలు నీటిని ఉపయోగిస్తారు.కావున వెంటనే. ఈవో సర్పంచ్ ఆ ట్యాంకిని ఉండే చోటే పునరుద్ధరించాలని లేనిచో అక్కడ ఉండే ప్రజలను సమీకరించి పంచాయతీ కార్యాలయం దగ్గర ఆందోళన చేసారు.అనంతరం పంచాయితే వారు ఇప్పటికిప్పుడు వాటర్ ట్యాంక్ నిర్మించేవరకు ట్యాంక్ లతో తెచ్చి ప్రజలకు త్రాగుటకు నీరు తెప్పిస్తున్నామని చెప్పారు . ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతాప్, మురళి, అక్బర్ బాషా. ఖాదర్బాషా. స్థానిక మహిళలు ఈవో గారిని ముట్టడించి. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.ద

# పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన తహసిల్దార్.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 07:
మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ బి. రామచంద్రుడు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి, ఓటు హక్కు వినియోగించుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు .విద్యుత్ ,త్రాగునీరు ఇతర మౌలిక వసతులు అన్ని ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని పాఠశాలల్లో విద్యుత్, బాత్రూమ్ మరియు త్రాగునీరు సమస్య ఉన్న వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఆయన వెంట ఆర్ ఐ సురేంద్ర నాథ్ రెడ్డి సూపరిండెంట్ రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగశీలి తల్లిరమాబాయ్ అంబెడ్కర్ 126వ జయంతి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 07:
కర్నూలు జిల్లా స్థానిక బీ క్యాంపు నందు గల యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో టౌన్ అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో రమాబాయి అంబెద్కర్ 126వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం.రాజేశ్వరి,రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి లు రమబాయి అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్నం. రాజేశ్వరి గారు మాట్లాడుతూ 7 - 2 -1898 న జన్మించిన రమాబాయి 9 సంవత్సరంల వయసులోనే అంబెద్కర్ తో వివాహం జరిగింది. అప్పటి నుండి అంబెద్కర్ కు అన్ని విషయాల్లో తోడుగా ఉంటు బాబా సాహెబ్ అంబెద్కర్ విజయాలకు రమాబాయి కారణమని ఆమె అన్నారు .రమాబాయి తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందని, అంతేకాకుండా అంబెద్కర్ ఒక్కో విజయం వెనుక రమాబాయి త్యాగాల తాలూకు ఎన్నో గాయాలు ఆమెలో ఉన్నాయని అన్నారు. అంబెద్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ, ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ, ఆయన ఉన్నత చదువుల కోసం తాను ఎన్నో బాధలు అనుభవించిందని, ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడలకలు అమ్మి కుటుంబాన్ని పోషించడమే కాక అందులో కొంత డబ్బును అంబెద్కర్ కి పంపించేదని ఆమె అన్నారు. రమాబాయి పేదరికంతో




పోరాటం చేస్తూ , ఆ పేదరికం కారణంగా తన సంతానంలో ఒక్కొక్కరుగా చనిపోతున్నా , మొక్కవోని ధైర్యంతో రమాబాయి అంతటి బాధను గుండెల్లోనే దాచుకొని బాబాసాహెబ్ కి ధైర్యాన్ని నూరిపోసేవారని ఆమె అన్నారు. రమాబాయి తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూసి తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తేలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందని ఆమె తెలిపారు. 9 సంవత్సరాల అతి చిన్న వయసులోనే అంబెద్కర్ జీవితంలోకి వచ్చిన రమాబాయి 30 సంవత్సరాలు ఆయనతో ఉండి, అంబేద్కర్ అత్యున్నత స్థాయికి ఎదగడంలో రమాబాయిది ఒక ప్రత్యేకమైన స్థానం అని ఆమె అన్నారు. నేటి తరం మహిళలకు రమాబాయి ఆదర్శం అని,రమాబాయి అంబెద్కర్ అంటేనే పోరాటం, రమాబాయి అంబెద్కర్ అంటేనే త్యాగం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యురాలు సుబ్బమ్మ లు పాల్గొన్నారు.




- డంపింగ్ యార్డ్ వ్యర్థాలు కుందూ ఒడ్డున.
- కుందూ కు నీళ్ళు వస్తె ...కుందూ లో కలవనున్న వ్యర్థాలు.
- కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన అధికారులు.
- ఒక్క బిల్లుకు అధికారులకు 10 లక్షల ఆమ్యామ్యా లా?.
- మొదటి బిల్లు ఇచ్చేందుకు అధికారులు సిద్ధం.
- రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా కుందూ ఒడ్డున వ్యర్థాలు.
- ప్లాస్టిక్ కవర్లు,సీసాలు,మెడికల్ వేస్ట్ మిశ్రమం.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07: ప్రజల ఆరోగ్యాలు కాపడల్సిన మున్సిపల్ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.డంపింగ్ యార్డులో వున్న వేస్ట్ ను కుందూ ఒడ్డున గుంతల లెవెలింగ్ చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు.కుందూ ఒడ్డున వదలడం ప్రమాదంగా భావించవచ్చు. కుందూకు నీళ్ళు వస్తె ఆ ప్రాంతం నీటితో వుంటుంది.వ్యర్థాలు నీళ్లతో పాటు కుందూలో కలిస్తే కుందూ పరివాహ ప్రాంతాల్లో కొన్ని గ్రామాల ప్రజలు కుందూ నీటిని తాగుతారు.వ్యర్థాలు విషతుల్లం లా అన్ని ఇందులో వుండడంతో ప్రజల అనారోగ్యాల భారిన పడటం ఖాయం.కాంట్రాక్టర్ తో కొందరు అధికారులు ఒకొక్క బిల్లుకు చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుస,గుసలు వినిపిస్తున్నాయి.ఒకొక్క బిల్లు మంజూరు చేస్తే అధికారులకు నజరానా దాదాపు 10 లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో 42 వార్డుల్లో ఉన్న చెత్తా,చెదారం,కాల్వల్లో పూడికలు ,వ్యర్థాలు డంపింగ్ యార్డుకు చేరుకుంటాయి.టన్నుల కొద్ది డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు పేరుకుపోవడంతో అప్పుడప్పుడు చెత్త కలిసిపోవడం తో సమీప ప్రాంత ప్రజలు పొగతో ఇబ్బందులు పడే వారు.ప్రజల ఇబ్బందులు గమనించి రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల్లో చెత్తను రీసైక్లింగ్ చేసి ఎరువు,మట్టి,జల్లెడ చేసి వ్యర్థాలను మరో చోటికి తరలించే విధంగా టెండర్ పిలిచారు.ప్లాస్టిక్ తదితర వారిని సిమెంట్ ఫ్యాక్టరీల కు పంపించాలి.ఈ నేపథ్యంలోనే 2022 లో నంద్యాల డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్త,చెదారం తొలగించడానికి అందులో వున్న 65 వేల మెట్రిక్ టన్నులు తొలగించడానికి దాదాపు అయిదు 5.50 కోట్లు టెండర్ ఆమోదం అయింది.టెండర్ పొందిన కాంట్రాక్టర్ ఏడాది లోపు పూర్తి చేయాల్సి వుంది.కాంట్రాక్టర్ ఏడాదిలో పూర్తి చేయకపోవడం తో మరో ఏడాది అధికారులు రెన్యువల్ చేశారు.ఇటీవల కాలంలో కాంట్రాక్టర్ డంపింగ్ యార్డులో వున్న వ్యర్థాలు మూడు విధాలుగా ప్రాసెసింగ్ చేయాల్సి వున్నా తూ, తూ మంత్రంగా కాసింత జల్లెడ పట్టి వాటిని విడిగా చేయకుండా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా కుందూ ఒడ్డున గుంతలను లెవెలింగ్ చేస్తున్నారు.కర్నూల్ కు వెళ్ళే ప్రయాణికులు అందరూ ఈ వేస్ట్ ను చూసి ముక్కున వెలువేసుకుంటున్నారు. ఈ తతంగాన్ని మీడియా చెవిన కొందరు వేశారు.కె.ఎస్.కె.న్యూస్ అక్కడికి వెళ్లి పరసిలించింది.లెవెలింగ్ కు కేవలం మట్టి పోయాల్సి వుండగా ప్లాస్టిక్ కవర్లు,పగిలిన సీసాలు,ఆసుపత్రుల నుంచే వచ్చే వ్యర్థాలు అన్ని కలిసినవి గమనించాను.కుందూ కు నీళ్ళు వస్తె అన్ని కలిసిన వ్యర్థాలు కుందూ లో కలిస్తే అనారోగ్యాల భారిన పడటం ఖాయం.కాంట్రాక్టర్ కు డంపింగ్ యార్డులో మూడవ వంతు భాగం తరలిస్తే ఒక బిల్లు ఇచ్చేటట్లు తెలుస్తోంది.నియమ నిభందనలు తుంగలో తొక్కిన కాంట్రాక్టర్ కు ఈ రోజు మొదటి బిల్లు దాదాపు కోటి 80 లక్షలు ఇచ్చేందుకు





అధికారులు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.గుట్టు చప్పుడు కాకుండా కాంట్రాక్టర్ చేసిన పనికి అధికారులు బిల్లు మంజూరు చేస్తున్నందుకు ప్రతి పలం బాగానే ఇస్తున్నట్లు సమాచారం.ప్రజల ఆరోగ్యం కంటే అధికారుల జేబులు నిండడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రవేటు ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ పై కథనాలు వెలువడిన సర్జికల్ వేస్ట్ నియంత్రణ మాత్రం లేదు.ఆ అధికారులకు నెల,నెల ప్రవేటు ఆసుపత్రుల నుంచి లక్షల్లో అందు తున్నట్లు సమాచారం.కొందరు అధికారులు ఒక పెద్ద ప్రవేటు ఆసుపత్రికి వెళ్ళి అభయహస్తం ఇచ్చినట్లు తెలుస్తోంది.ఓ శాఖలో ఆ అధికారులు వచ్చినప్పటి నుంచి మూడు పువ్వులు ఆరుకాయలుగా అన్న చందంగా కుషీ,కుషి గా వున్నట్లు సమాచారం.మున్సిపాలిటీ అధికారులు ఫాగింగ్ చేయకపోవడంతో నంద్యాల జెడ్ పి టిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి సొంత డబ్బుతో పట్టణంలో ఫాగింగ్ చేస్తున్నారంటే ఇంత కంటే దౌర్భాగ్యం మరొకటి లేదు.నంద్యాల మున్సిపాలిటీ లీలలు ఎన్ని చూడాలో.రేపు మరో దోపిడీ కథనంతో మీ ముందుకు.

## సురేష్ కుటుంబానికి రూ.5 లక్షల సాయం

### వైసీపీ యువ నేత ప్రదీప్ రెడ్డి

, :పెద్దకడబూరు

మండలంలోని చిన్నతుంబలంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన గవిగట్టు సురేష్ కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుటుంబానికి బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సురేష్ కుటుంబానికి అండగా నిలబడడం హర్షించిదగ్గ విషయమని సురేష్ కుటుంబం పార్టీ కోసం అన్ని విధాలుగా ముందుంటావని కుటుంబ సభ్యులు అన్నారు .వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించే విధంగా నాయకులు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ ఎంపిటిసి యల్లప్ప, బొడ్డన్న, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమర్థ నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోండి.

### -నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 07:
రానున్న సార్వత్రిక ఎన్నికల సమర్థ నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్ లో ఎన్నికల సంసిద్ధతపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను, హ్యాండ్ బుక్కులను నోడల్ అధికారులు క్షుణ్ణంగా చదివి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులను రాండమైజేషన్ పద్ధతిలో కేటాయించేందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని మ్యాన్ పవర్ కమిటీ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించే రీతిలో శిక్షణ కార్యక్రమాలు ఇవ్వాలని ట్రైనింగ్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారిని సూచించారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన పోలింగ్ మెటీరియల్ ను సరిచూసుకొని లోటుపాట్లపై నివేదికను తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు తరలించే మెటీరియల్ పోలింగ్ సిబ్బందికి అవసరమయ్యే వాహనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని సూచించారు. యువ ఓటర్ల నమోదుకు సంబంధించి అన్ని కళాశాలలు విద్యాసంస్థల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొత్త ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని స్వీప్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన, భద్రత, ట్రాన్స్పోర్ట్, సీలింగ్ తదితర అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఈవీఎం మేనేజ్మెంట్ నోడల్ అధికారిని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని యంసిసి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్ట్రోరల్ రోల్ పై ఎప్పటికప్పుడు చర్యలు చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీ నోడల్ అధికారులను సూచించారు.

లా అండ్ ఆర్డర్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా మేనేజ్మెంట్, కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలకు కేటాయించిన పనులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు అన్ని రకాల కమిటీలు చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణనిచ్చారు.



# పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్

## కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంటుంది అందరూ ఉపయోగించుకోవాలి-దద్దాల

కనిగిరి ఫిబ్రవరి 7

కనిగిరి నియోజకవర్గం కార్యాలయాన్ని వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభించారు ముందుగా పూజ కార్యక్రమాలు అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను వైసీపీ ఇన్చార్జిగా ప్రకటించడం జరిగిందని అన్నారు అలానే నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు కార్యాలయంలో సీనియర్ నాయకులు అందరూ కలిసి పార్టీ కనిగిరి కొండపై వైసీపీ జండా ఎగరేద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి



మాజీ జడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి కనిగిరి ఎంపీపీ ప్రకాశం పీసీ పల్లి ఎంపీపీ జఫన్య పిసి పల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, వైస్ చైర్మన్ పులి శాంతి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి చెంచులు కమతం రమణారెడ్డ హెచ్ఎంపాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ,బీసీ నాయకులు కాశయ్య, నాయకులు బాలకోటయ్య సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రెడ్డి పీసీపల్లి సింగల్ విండో చైర్మన్, వైసీపీ నాయకులు మూలె గోపాల్ రెడ్డి ,వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు గృహ సారథులు మండల కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అందరూ ఆశీర్వదించండి అండగా నిలబడతా - వైసిపి ఇన్చార్జ్ -దద్దాల

**ఆసరా కార్యక్రమానికి ఘనస్వాగతం పలికిన మహిళా తల్లులకు శిరసు వంచి పాదాభివందనం- ఇంచార్జి దద్దాల**
**అందరికీ అండగా నిలిచిన ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవండి- ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్**

కనిగిరి ఫిబ్రవరి 7

వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ఏర్పాటుచేసిన ఆసరా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు పామూరు మండలం పొదుపు సంఘాల మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పేద మహిళలందరికీ రుణమాఫీ కోసం సంకల్పించిన ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తూ వారికి చేయూతనందిస్తున్న జగనన్నకు మహిళలందరూ అండగా నిలవాలని అన్నారు ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో పేద ప్రజల బాధను నేరుగా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాలోనే డబ్బులు జమ చేస్తూ అవినీతికి ఎక్కడా తావు లేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాల మహిళలకు సుమారు 25వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో




విడత డబ్బు జామ చేయడం జరిగిందని అన్నారు ఇందులో భాగంగానే పామూరు మండలానికి ఏడు కోట్ల 25 లక్షలు డబ్బులు మీ ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేస్తున్నారని అన్నారు మహిళలందరూ జగనన్నకు తిరిగి బహుమతిగా రెండు బటన్లు అనగా ఎంపీ అభ్యర్థికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఎంపీపీ గంగసాని లక్ష్మి జెడ్పిటిసి చెప్పిడి సుబ్బయ్య ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష సింగిల్ విండో చైర్మన్ పువాడి వెంకట సుజాత జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పీడీసీసీ బ్యాంకు



చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి జడ్పిటిసి ఓకే రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి షేక్ రషీద్ వైస్ ఎంపీపీ గంధం యేసు రత్నం కో ఆప్షన్ సభ్యులు కాజా నాయబ్ రసూల్ ఎంపీటీసీ లు వేట రాఘవేంద్ర, ఆకుపటి వెంకటేష్ గంగిరెడ్డి వెంకట నారాయణమ్మ రెక్కల అనిత ,ఏంఆది లక్ష్మమ్మ సుబ్బరత్నమ్మ శివకుమారి బ్రహ్మారెడ్డి బ్రహ్మారెడ్డి నాగార్జున నాగార్జున శ్రీనివాసులు సర్పంచులు వరమ్మ నాగలక్ష్మి రవణమ్మ రాధాకృష్ణమూర్తి శ్రీనివాసులు గురవయ్య శ్రీకాంత్ రెడ్డి వేణుగోపాల్ కొండబాబు నారాయణరెడ్డి వెంకటరమణమ్మ విజయ్ శేఖర్ నారాయణ వరలక్ష్మి ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి వైసీపీ నాయకులు గోపాల్ రెడ్డి శ్రీహరి రెడ్డి సిద్ధారెడ్డి పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి కమతం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 3వ రోజుకు చేరుకున్న రాజ-శ్యామల యాగం



నకరికల్లు

జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాలని, అలాగే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని శ్రీశతకుండాత్మక మహారుద్ర,శతసహస్ర మహాచండీసహిత, శ్రీరాజశ్యామల యాగం. ఈరోజు రాజశ్యామల యాగంలో భాగంగా గోపుజా గురు ప్రార్ధన మండప పూజలు చండి పారాయణం రాజ్యశ్యామల జపం రుద్రాభిషేకం రాజ్యశ్యామాల హెూమం సుదర్శన హెూమం మహాలక్ష్మి హెూమం హరితి మంత్రపుష్పం చతుర్వేద స్వస్తి జరుగును.ఈ యాగంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు వారి సతీమణి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ యాగాన్ని నకరికల్లు మండలం చేజర్ల కపోతేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# వైసీపీని వీడి టిడిపిలోకి 20 కుటుంబాలు చేరిక.

**జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తున్న ప్రజలు.**

వినుకొండ

పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు గారు అన్నారు.అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్థ, అహంకార ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు.టిడిపి హయాంలో చేసిన నియోజకవర్గ అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు.

## మహా శివరాత్రి ఉత్సవాలుకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి ఫిబ్రవరి 7



మహా శివరాత్రి హిందువులకు పవిత్రమైన పండుగని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుదవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో కొండ పై వెలసిన శివాలయములో శివభక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ఆలయములో శివ భక్తులు సౌకర్యార్థమై భక్తులకు దర్శనం చేసుకుని సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. కనిగిరి పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ కోటేశ్వరరావు వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ సచివాలయం సిబ్బంది ప్రసాద్ రెడ్డి,వైసీపీ నాయకులు అరునోధర్ మన్సూర్ మళ్ళీ కార్జున తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం.

కనిగిరి




బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం అని ఎస్.బి.సి.సి సెల్ సభ్యులు కిరణ్ కుమార్ అన్నారు.కనిగిరి మండల పరిధిలోని బడుగులేరు గ్రామంలో బుధవారం బాల్య వివాహాల రహిత సమాజమే ధ్యేయంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,మండల న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో,కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ, ఎస్.బి.సి.సి సెల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం,బాలిక వికాసం, పౌష్టికహారం పై అవగాహన కార్యక్రమం జరిగింది.బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం అబ్బాయికి 21 ఏళ్లు, అమ్మాయికి 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయకూడదన్నారు.ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. చేయి చేయి కలుపుదాం బాల్యవాహాముల నిర్మూలనకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సచివాలయం ఎ ఎన్ ఎం మల్లేశ్వరి,వి ఓ ఎ పి. శైలజ,ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు,కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి.సలోమి,అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి,శారమ్మ,ఆశా కార్యకర్త ప్రేమమ్మ, గ్రామస్తులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# లెర్నెట్ స్కిల్స్ వారి సహకారంతో - ఇండస్ట్రియల్ విజిట్

ముప్పాళ్ల




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదల నుండి సుమారు 100 మంది విద్యార్థులు, వారు పొందుతున్న వృత్తి విద్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఇరుకుపాలెం లోని మహేశ్వరి మిల్క్ డైరీ ను రెండు విడతలుగా సందర్శించిరి. జిల్లా పరిషత్ హైస్కూల్ మాదల వారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.సందర్శనలో భాగంగా ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్వేర్ లో శిక్షణ పొందుతున్న వారు అనేకమైన ఎలక్ట్రానిక్ మిషనరీస్, సెన్సార్స్ వాటి పనితీరు తయారు ప్రక్రియలో గల వివిధ ప్రక్రియలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకొనిరి.మిల్క్ డైరీలో ఇన్చార్జి ఆకాష్ మరియు నిపుణులు యంత్రముల పనితీరు మరియు అభివృద్ధిలోని పలు దశలు వివరించిరి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు షేక్. సుభాని, ఏ.మంగయ్య, డి. ఫణి కుమార్ మరియు లివృత్తి విద్యా శిక్షకులు కే.డి. ఎల్. ప్రసాద్ మరియు వి.రామాంజనేయులు పాల్గొనిరి. మొత్తం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ ఆధ్వర్యంలో జరిగినది.

# ఉమానందరాజు కు నివాళులు అర్పించిన కన్నా మరియు పార్టీ నాయకులు

సత్తెనపల్లి



సత్తెనపల్లి పట్టణం 12వ వార్డు నందు చల్లగాలి ఉమానందరాజు గారి పెద్దకర్మ కార్యక్రమం లో పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు సత్తెనపల్లి నియోజకవర్గం అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ మరియు క్లస్టర్ వన్ క్లస్టర్ 2 ఇన్ చార్జ్ లు పోట్ల రామాంజనేయులు, మార్కెట్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు,పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నోముల ప్రకాష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చర్చి ప్రారంభోత్సవానికి యువనేత డాక్టర్ కోడెల శివరాంకు ఆహ్వానం...

(సత్తెనపల్లి



తమ అభిమాన నాయకుడు, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశీస్సులతో సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం నార్నేపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించుకున్నారు గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున చర్చ్ అభివృద్ధి కొరకు యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.